## వీర హనుమాన్ విజయ యాత్రలో సురభి నవీన్ కుమార్



కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర హనుమాన్ విజయాత్ర ప్రారంభోత్సవంలో దండి పీఠాధిపతితో కలిసి పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ సందర్భంగా టెంకాయ కొట్టి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు అనంతరం సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమన్నారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నేతలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హనుమాన్ దీక్ష స్వాములు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నేతలు తదితరులు పాల్గొన్నారు

## వీర హనుమాన్ విజయ యాత్రలో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర హనుమాన్ విజయాత్ర ప్రారంభోత్సవంలో దండి పీఠాధిపతితో కలిసి పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా టెంకాయ కొట్టి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమన్నారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నేతలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హనుమాన్ దీక్ష స్వాములు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎస్సి స్పాట్ రెమ్యునరేషన్ రేట్లను రెట్టింపు చేయాలి...

**ఎస్టియు డిమాండ్..**



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ఎస్ ఎస్ సి పరీక్ష పత్రాల మూల్యాంకన భత్యాన్ని అలాగే సిబ్బందికి చెల్లించే గౌరవ వేతనం వెంటనే రెట్టింపు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ బైరం హరికిరణ్ పాఠశాల విద్యాశాఖను కోరారు ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాముకు వినతిపత్రం సమర్పించారు జీవో నెంబర్ 18 ద్వారా స్పాట్ రేట్లు అమల్లోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు పెంచకపోవడం ఆశాస్త్రీయమన్నారు స్పెషల్ అసిస్టెంట్లకు సైతం రవాణా భత్యం దినసరి భత్యం (టిఏ డిఏ) చెల్లించాలని డిమాండ్ చేశారు గతంలో లాగా స్పాట్ ముగిసే రోజునే రెమ్యునరేషన్ నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు

## రైతులకు హమాలీ చాట కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ...

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



మెట్ పల్లి ఏప్రిల్ 08 (వుదయం విలేఖరి) మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రైతులకు హమాలీ చాటా కార్మికులకు ఎండా కాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లును పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పని చేసే కార్మికులకు ఎండలో నిరసించి పోకుండా ప్రతి ఒక్కరికి ఓఆర్ఎస్ పాకెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్క కార్మికులు ఎండాకాలం దృశ్య ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగాలని తెలిపారు ఈకార్యక్రమములో కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షకులు హరికృష్ణ హమాలీ అధ్యక్షులు రాజయ్య చాటా అధ్యక్షులు ఆయిలవ్వ రైతులు సిబ్బంది పాల్గొన్నారు

## పెన్షన్ సవరణ రద్దుకు పోస్టు కార్డుల ఉద్యమం...

**టీపెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**



జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) పెన్షన్లకు కోతలు పెట్టే పెన్షన్ సవరణ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరుతూ ప్రధానమంత్రి మోదీకి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ కార్యాలయంలో జిల్లా డివిజన్ మండల శాఖల ప్రతినిధులు సమావేశమై ప్రధానమంత్రి మోదీకి పోస్టు కార్డులపై వినతులు రాసిన పెన్షనర్లు పోస్టల్ డబ్బాలో పోస్ట కార్డులు వేశారు అనంతరం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ దారులకు హాని చేసే పెన్షన్ సవరణ బిల్లును 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభలో ఆమోదింప చేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు ఈ బిల్లు చట్ట రూపములోకి రాగానే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేస్తాయి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోని పెన్షనర్లు కూడా తీవ్రంగా నష్టపోతారని పెన్షనర్ల కడుపు కొట్టే ఈ పెన్షన్ బిల్లు సవరణ ను వెంటనే రద్దు చేయాలని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి మోదీని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కోరారు రద్దు చేయని పక్షంలో ఉద్యమ కార్యాచరణకు నిర్ణయిస్తామని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసల ఆశోక్ రావు నాయకులు భీమయ్య నారాయణ దేవేందర్ రావు కరుణ విజయలక్ష్మి జిల్లా డివిజన్ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

## సత్తుపల్లిలో ఐజేయు సభ్యత్వాలకు అనూహ్య స్పందన..





సత్తుపల్లి ఏప్రిల్ 08 చెర్రీస్ రెస్టారెంట్ లో మంగళవారం నిర్వహించిన టి యు డబ్ల్యుజే ( ఐ జే యు) సభ్యత్వ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొనే పలు సమస్యలపై చర్చ సాగింది.. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వర్చువల్ గా మాట్లాడుతూ జర్నలిస్టులు తన గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల్లో జరిపిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పథకంలోనూ జర్నలిస్టులకు సింహభాగం ఉ ంటుందని హామీ ఇచ్చారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఇంటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా, జిల్లా కమిటీ సభ్యులు తడికమళ్ళ దేవా, కందుల గురవయ్య, ఎస్.కె పాషా, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సతీషు, రామకృష్ణ, ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ నాయకులు శ్రీకాంత్, మునీర్, ఐ శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి చక్రవరపు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయుడు హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని ఐజ, ఉమ్మడి ఇటిక్యాల మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ 88 మంది లబ్ధిదారులకు 20 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయిజ ను నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**అయిజ లో సగం కూడా లేని పెబ్బేరు రెవెన్యూ డివిజన్ అవుతుంది**

**జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి**




అలంపూర్ ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణ కేంద్రం బిజేపి పార్టి కార్యాలయం లో జోగులాంబ గద్వాల జిల్లా బిజేపి మాజి అధ్యక్షుడు ఎస్.రామచంద్ర రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్ట చివరన జోగులాంబ గద్వాల జిల్లాలో, ఉమ్మడి పాలమూరు జిల్లా లో పెద్ద మండలం అయిజ ను కేంద్రంగా నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెద్ద మండలం అయిజ మండలం, అయిజ పట్టణ జనాభా 2011 ప్రకారం 28,000 ఉండగా ఇందులో సగం కూడా లేని పెబ్బేరు(2011 జనాభా లెక్కల ప్రకారం 12,300) కేంద్రంగా నూతన రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారం మేరకు వనపర్తి ఎమ్మెల్యే పనితీరు ఎంత అద్భుతంగా ఉందో తెలుస్తుంది. పెబ్బేరు కేంద్రంగా నూతన రెవిన్యూ డివిజన్ ఏర్పాటైనట్లయితే భవిష్యత్తులో అయిజ నియోజకవర్గము అయ్యే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని అయిజ పట్టణ మండల ప్రజలు భావిస్తున్నారు. దీనికి అంతటికి కారణం ఇక్కడ ఉ న్నటువంటి స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు.కనీసం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ని చూసైనా మనం మన పనితీరును మార్చుకోవాలి. ఆయనని చూసి నేర్చుకోవాలి అని హితువు పలికారు. ముఖ్యమంత్రి ని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తన నియోజకవర్గానికి పిలిపించుకొని సుమారు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయించుకోవడం జరిగింది. ఇప్పటికైనా అలంపూర్ నియోజక వర్గంలో అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో పెద్ద పట్టణమైన అయిజ పట్టణానికి అయిజ పట్టణ, మండల ప్రజల అవసరాల మేరకు/ప్రజల అభివృద్ధి కొరకు అవసరమైన విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడానికి ప్రయత్నించక పోవడం అయిజ పట్టణ మండల ప్రజలను మోసం చేయడమే అని ఇకనైనా పని తీరును మార్చుకోని ప్రజలకు మేలు చేయాలని స్థానిక ప్రజాప్రతి నిధులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బలిగేరా శివారెడ్డి, ఆయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, వెంకటేష్ యాదవ్ మహేష్, రాజశేఖర్, కే.గోపాల్, కే.శివన్న, భీముడు, రామకృష్ణ, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందం...

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని రేషన్ దుకాణంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నమని అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలిపారు ఈకార్యక్రమంలో కొరుప్ప నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ...

**రాజ్యాంగాన్ని పరిరక్షించేది కాంగ్రెస్ పార్టీయే...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**




కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అమ్మక్క పేట గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర అమ్మక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు విచ్చేశారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీయేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అమ్మక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ కలెక్టర్ మోతిలాల్



చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

లక్షెట్టిపేట, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ మోతిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం చలివేంద్రం దాత చింతల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ నల్లెల అనిల్ ను పరామర్శించిన గంట కళావతి.



పరకాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ నల్లెల అనిల్ కుమార్ తండ్రి ఐలయ్య మంగళవారం మధ్యాహ్నం మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. నల్లెల అనిల్ ను పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు పట్టణ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, బిఆర్ఎస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నేత 15 వేల ఆర్థిక సాయం అందజేత

**జక్కుల చిన్న జంగయ్య యాదవ్**

వెల్దండ ఏప్రిల్ 8 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని ఇదమ్మ బండ తండాకు చెందిన యువకుడు వర్త్యావత్ .మహిపాల్ నాయక్ మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న జియాగూడ కమేల యాదవ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా 15 వేల రూపాయలు మృతుని భార్యకు అందజేశారు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ నాలు నాయక్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్, బుజ్జ నాయక్ ఉన్నారు

## ఏసీబీకి చిక్కిన చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి.




కోదాడ సూర్యాపేట ఏప్రిల్ 8(వుదయం) సూర్యాపేట జిల్లా చింతలపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై అంతి రెడ్డి పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.ఓ కేసు విషయం లో ఫిర్యాదు దారుడినుండి 15,000 డిమాండ్ చేసి10,000 ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులకు పట్టుబడ్డాడు.కాగా పోలీస్ అధికారులే లంచాలకు పాల్పడితే సామాన్య ప్రజల కు ఏం న్యాయం చేస్తారని చర్చించుకుంటున్నారు. కాగా ప్రస్తుతం అంతిరెడ్డి పై విచారణ కొనసాగుతుంది.

## మృతురాలి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

పెద్దపల్లి, ఏప్రిల్08వుదయం ప్రతినిధి): బోయినపల్లి మండలము తడగొండ గ్రామానికి చెందిన ఎడపెల్లి తార ఇటీవల అనారోగ్యముతో మృతి చెందారు. మంగళవారం తడగొండ బిజెపి పక్షాన మినుకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం బస్తా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిజెపి నాయకులు సింగరీ వెంకటేష్ , ఎడపల్లి చంద్రయ్య, బండారి మహేష్ ,

ఎడపల్లి మహేష్, కట్ట తిరుపతి, సా వనపల్లి తిరుపతి, ఎడపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు శిక్షణా తరగతులు



లక్షెట్టిపేట, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోనకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేట యందు జన్నారం, దండేపల్లి, లక్షెటిపేట, హాజీపూర్ మండలాల యొక్క వ్యవసాయ, పౌరసరఫర, సహకార, రవాణా, మార్కెటింగ్, డి.ఆర్.డి.ఎ సెర్ఫ్ శాఖల,మెప్మా అధికారులతో కలిసి, యాసంగి 2024–25 వరి దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు శిక్షణా తరగతులు అదనపు కలెక్టర్ మోతిలాల్ నిర్వహించినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోతీలాల్ మాట్లాడుతూ, నిబంధనలకు మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరపాలని తెలిపారు. యాసంగి 2024–25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఏ రకానికి రూపాయలు 2320/– గా, సాధారణ రకానికి 2300/– గా మద్దతు ధర నిర్ణయించారన్నారు. తేమ శాతం 17% లోపు వచ్చిన తరువాతే తూకం వేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు వివరాలు తప్పనిసరిగా నమోదు చేసి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగి%శీ%గ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. సన్న రకం దాన్యం మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని ప్రతి కొనుగోలు కేంద్రం లో కేంద్రం పేరు,కోడ్, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి, బ్రమ్మరావు ,డి. ఆర్. డి. ఓ, కిషన్ , పౌర సరఫరాల మేనజర్, శ్రీకల , తహశీల్దార్ దిలీప్ కుమార్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడుకోలు








నాగర్ కర్నూల్ ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)జిల్లాలోని బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి, రానున్న పోటీ పరీక్షలలో విజయదుందుభి మ్రోగించి కళాశాల పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని, అలాగే ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థుల నుంచి అనుభవాలను నేర్చుకోవాలని సూచించారు.కళాశాలలో అత్యున్నతమైన ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేసే కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అనునిత్యం విద్యా బోధనతోపాటు, సమాజ బాధ్యతను, పోటీ ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారని ప్రశంసించారు. కళాశాలలో అన్ని రకాల కరిక్యులర్, కోకరిక్యులర్ ఆక్టివిటీస్ జరుగుతున్నాయని వీటితో పాటు ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల వాలంటీర్లు స్వచ్ఛభారత్, హరితహారం వంటి సేవా కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు ను మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు మహేశ్వర్ జి ,యాదగిరి లను శాలువాకప్పి సన్మానించడం జరిగింది. అనంతరం కళాశాలలో కొద్దిరోజుల కిందట నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం చేత బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమానంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, ప్రవలిత, రమ్య, విద్యాపైకేతర బృందం సీనియర్ అసిస్టెంట్ కవిత, జూనియర్ అసిస్టెంట్ లు అక్బర్, కురుమయ్య, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, నగేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు విన్నర్ తో రైతులకు లాభం



మంచిర్యాల, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి): నూజివీడు వారి విన్నర్ మొక్కజొన్నతో రైతుకు అధిక లాభం చేకూరుతుందని రైతు పసరిత్తి భూమయ్య అన్నారు. మంగళవారం దండేపల్లి మండలంలోని లక్ష్మీకాంతపూర్ తన వ్యవసాయ క్షేత్రం లో నూజివీడు వారు రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు భూమయ్య మాట్లాడుతూ.... నూజివీడు కంపెనీ విన్నర్ మొక్కజొన్నను రైతులందరూ వాడి అధిక లాభం పొందాలని సూచించారు. అనంతరం కంపెనీ ప్రతినిధి రాజబాబు మాట్లాడుతూ..... నూజివీడు 51 సంవత్సరాలు పూర్తిచేసుకుని రైతుల మన్ననలు పొందిందన్నారు. అదేవిధంగా నూజివీడు కంపెనీ రైతు క్షేమం కోరే విత్తనాలను తయారు చేస్తుందని అన్నారు. విన్నర్ మొక్కజొన్న గాలి, వానలను తట్టుకునే వేరు వ్యవస్థను కలిగి ఉంటుంది. ఏక రీతి కండలు కలిగి ఉండి రైతులందరికీ లాభాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓలు వేణుగోపాల్, విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో చెలగాటమా ఖబర్దార్ ఖబర్దార్

**నాగనూల్ కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు న్యాయం చేయాలి**

**ఎబివిపి జిల్లా కన్వర్ శివ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు**





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 08(వుదయం ప్రతినిధి)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగనూల్ కస్తూర్బా గాంధీ హాస్టల్లో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని,చేతులు కోసుకొని విద్యార్థి ఆత్మహత్యా యత్నానికి పాలు పడిందనే విషయాన్ని తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ఏబీవీపీ నాయకులు హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎంతో ఇబ్బందులకు గురి చేసి అక్కడ ఉన్న టీచర్ విద్యార్థులను బ్లాక్ మెయిల్స్, ఎండకు కూర్చోబెట్టడం, ఇలాంటి అనేక సమస్యలతో విద్యార్థులని భయంధోలనకి గురిచేసిందని అన్నారు. విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక అధికారులకు చెప్పుకోలేక ఆత్మేమహత్యాయత్నం చేసుకునేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. ఈ విషయాన్ని వెంటనే పై అధికారులు పట్టించుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సంఘటన కు సంబంధించిన బాధ్యులపై డిఈఓ చర్యలు తీసుకోకపోతే ఏబీవీపీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్, మహేష్, శ్రీకాంత్ ఏబీవీపీ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను నిర్బంధించిన ఇజ్రాయిల్

లండన్ : ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను ఇజ్రాయిల్ నిర్బంధించింది. ఈ విషయయాన్ని ఇంగ్లండ్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా పరిగణించారు. ఇంగ్లండ్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకరం అధికార లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు ఎంపిలు శనివారం లుటాన్ నుంచి ఇజ్రాయిల్‌కు వెళ్లారు. అక్కడ అధికారులు వీరిని అడ్డుకుని నిర్బంధించారు. అయితే కొంత సమయం తర్వాత విడిచిపెట్టారు. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఈ ఎంపీలు తమ దేశం వచ్చారని ఇజ్రాయిల్ ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ చర్యపై లామీ స్పందిస్తూ 'ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపిలను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు..కేసీఆర్ ను ఓడించారు

**కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు**

**కాంగ్రెస్ అంటేనే స్కాములమయం**

**సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది**

**మల్కాజ్గిరి ఏం పి ఈటల రాజేందర్**



హైదరాబాద్ ఏప్రిల్ 8 : ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు, కేసీఆర్ ను ఓడించారు కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారని,కాంగ్రెస్ అంటేనే స్కాములమయం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.సొంత మంత్రులు జైలుకు పోయిన వెల్లి చరిత్ర వారిది రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైనారు. నూతన అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ మమ్ముల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నా. పార్టీలో వైరుధ్యాలు ఉంటాయి.. బీజేపీలో ఇంత కాంపిటేషన్ ఎప్పుడు లేదు. పోటీ పెరుగుతుంది అంటే పార్టీ బలంగా ఉన్నట్టు పార్టీని ఎవరు నడపాలని పెద్దలు నిర్ణయిస్తారు. పార్టీని గెలిపించడంలో భుజం భుజం కలిపి నడుద్దాం. కొట్లాడే వారిదే విజయం. పోరాటమే మనల్ని బ్రతికిస్తుంది దిమ్మ తిరిగాలన్నారు. చోటా మన్ సే కోయీ బడా నహీ హెూ సక్తా.. టూటే దిల్ సే కోయీ కడా నహీ సక్తా.. అని మాజీ భారత ప్రధాని శ్రీ వాజిపేయి గారు చెప్పారు. ఈరోజు వాజపేయి గారి శతజయంతి సందర్భంగా ఆయన మాటలు గుర్తుచేసుకుందాం. లీడర్ ఎదిగిన తరువాత అందరివాడుగా ఉంటారు తప్ప కొందరివాడిగా ఉండడు. మనుషులు కూడా సమాజ పరిణామ క్రమాన్ని పట్టి మారాలి. నాయకుడికి అభిమానులుంటారు.. కానీ పార్టీని కన్నతల్లి అనే భావన ఉండాలి. భాధ్యతలు పెరిగే కొద్దీ ఎక్కువ సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. ట్లాడడం తేలిక, పనిచేయడం కష్టం. ఎల్బీ నగర్ కి నేను లోకల్. ఇక్కడే హాస్టల్ లో ఉండి చదువుకున్న. ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో బీజేపీకి బలం ఉంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో పోలైన ఓట్లలో 65 శాతం ఓట్లు సాధించి, 1.06 లక్షల మెజారిటీ సాధించిన నియోజకవర్గం ఎల్బీ నగర్. స్థానికంగా మన ప్రజాప్రతినిధులు ఉండడం వల్లనే ఇది సాధ్యమయ్యింది.నాయకులు ఉంటేనే పార్టీకి పట్టు ఉంటుంది. రేపటి %స్త్రప్తఎష% ఎన్నికల్లో కూడా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నంబర్ వన్ గా ఉంటుంది.. గ్రేటర్ మీద ఎగిరే జెండా కాషాయ జెండానే. దాన్ని ఆపగలిగే శక్తి ఎవరికీ లేదు., కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాలు చేస్తున్నా. రేవంత్ ఐదేళ్లు నిలబడి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసింది లేదు.. మంత్రిగా పనిచేసిన అనుభవం లేదు. ఇన్ని హామీలు ఎలా ఇస్తారు అని అడిగితే.. మమ్ముల్ని గుడ్డిగా ద్వేషిస్తారా అని విమర్శించారు.కడుపుకట్టుకొని పనిచేస్తే సంవత్సరానికి 40 వేల కోట్లు పెట్టడం పెద్ద సమస్య కాదు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇవాళ ఎటు పోయాయని అడుగుతున్న. 15 శాతం లంచం ఇవ్వకుండా కాంట్రాక్టర్స్ కి బిల్లులు ఇవ్వడం లేదు. వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ ముఖాలకు ప్రభుత్వం నడపడం చేతకావడం లేదు. కాంగ్రెస్ మళ్లీ గెలవదని ప్రజలనుకుంటున్నారు. %దీ=ా% ను నమ్మే పరిస్థితి లేదు.వారు చేసినవి ఏకరువు పెడితే.. ప్రజలు ఎన్నటికీ నమ్మరు. డబ్బులు పెట్టి సభలు పెడితే ప్రజలు వారివైపు వస్తారని అనుకుంటున్నారు. ప్రజల హృదయాల్లో కాంగ్రెస్, %దీ=ా% కి చోటు లేదు. ముమ్మాటికే ఆదరించేది బీజేపీనే.. పవర్ అనే ఆర్బిట్ లోకి ఎంటర్ అయ్యాం. ఈ రాష్ట్రం అప్పులు తీరాలన్నా, పురోగమనం చెందాలన్నా మోదీ గారి అండలేకుండా సాధ్యంకాదని ప్రజలకు అర్థం అయ్యింది. 2026లో, 28లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిచేది బీజేపీనే.45 ఏళ్లుగా బీజేపీ కార్యకర్తల త్యాగాలుచేసి కళ్లలో వత్తులు వేసుకొని అధికారం కోసం ఎదురుచూస్తున్నారు. దేశంలో ఇద్దరు పార్లమెంట్ మెంబర్స్ గెలిస్తే ఒకటి తెలంగాణ ఇంకోటి గుజరాత్ నుండి గెలిచారు. గుజరాత్ లో 27 ఏళ్ల తరువాత కూడా మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ సారి మన దగ్గర కూడా అధికారం రాబోతుంది. పార్టీలో వైరుధ్యాలు ఉంటాయి.. బీజేపీలో ఇంత కాంపిటేషన్ ఎప్పుడు లేదు. పోటీ పెరుగుతుంది అంటే పార్టీ బలంగా ఉన్నట్టు పార్టీని ఎవరు నడపాలని పెద్దలు నిర్ణయిస్తారు. పార్టీని గెలిపించడంలో భుజం భుజం కలిపి నడుద్దాం.కొట్లాడే వారిదే విజయం.పోరాటమే మనల్ని బ్రతికిస్తుంది దిమ్మ తిరిగాలి.పనులు చేస్తామని హామీలు ఇవ్వండి..కేంద్రంలో అధికారంలో ఉన్నది మనం కేంద్రం అండ లేకపోతే రాష్ట్రంలో అభివృద్ధి లేదని మర్చిపోకండి అని ఈటల రాజేందర్ అన్నారు.

## బాలికపై 22 మంది గ్యాంగ్ రేప్

న్యూఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో 22 మంది నిందితులు ఓ 19 ఏళ్ల యువతిని కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారం చేశారు. వారిలో ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు వారం రోజులపాటు ఆ యువతిపై అతాచారం చేసినట్లు సమాచారం. పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోడానికి పోలీసులు గాలిస్తున్నారు. ఉత్తర వారణాసిలోని లాల్‌పుర్‌కు చెందిన ఆ టీనేజర్ యువతి తన ఫ్రెండ్‌ను చూసేందుకు మార్చి 29న ఇంటి నుంచి బయల్దేరింది. ఇదివరలో ఆమె ఒంటరిగానే సురక్షితంగా వెళ్లివచ్చేది. కానీ ఆ రోజున మాత్రం ఆమె ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 4న వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజున కిడ్నాపర్లు ఆమెకు మత్తుమందు ఇచ్చి పండేపూర్ కూడలిలో వదిలిపెట్టారు. ఆమె సమీపంలోనే ఉన్న ఫ్రెండ్ ఇంటికి ఎలాగోలా చేరుకుంది. తర్వాత వారు ఆమెను ఇంటికి చేర్చారు. తనపై జరిగిన దారుణాన్ని ఆ యువతి తండ్రికి తెలుపగా కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాపర్లు ఆమెను అనేక చోట్లకు తీసుకెళ్లి లైంగికంగా దాడికి పాల్పడ్డారని ఆ యువతి తెలిపినట్లు తెలుస్తోంది. ఆమెపై హుక్కా బార్‌లో, హోటల్‌లో, లాడ్జ్‌లో , గెస్ట్‌హౌస్‌లో.. ఇలా పలు ప్రాంతాల్లో 22 మంది బలాత్కరించారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసుకుని అదే రోజు రాత్రి హుకుల్ గంజ్, లల్లాపుర ప్రాంతాలకు చెందిన అనేక మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు మైనర్లు ఉన్నారని సమాచారం. అయితే పోలీసులు పూర్తి వివరాలు తెలుపడంలేదు. లైంగిక దాడి జరిగిందని మొదట్లో బాధితురాలుగానీ, ఆమె కుటుంబసభ్యులుగాని తెలుపలేదని, కానీ చివరికి లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేశారని స్థానిక సీనియర్ పోలీస్ అధికారి చంద్రకాంత్ మీనా తెలిపారు. బలాత్కారం ఫిర్యాదు ఏప్రిల్ 6న దాఖలయిందని కూడా ఆయన తెలిపారు.